తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు  నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి  కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
గురువారం
16 అక్టోబర్ 2025
పేజీలు : 08
Follow :

# రేషన్ బియ్యం తూకంలో ప్రతినెలా తేడా



- గోదాం ఇంఛార్జ్ కు వ్యతిరేకంగా నిరసనకు సిద్ధమవుతున్న డీలర్లు
- ఎస్ డబ్ల్యు సి గోదాం నుండి తూకంతో బియ్యం తీసుకుంటున్న గోదాం ఇంఛార్జ్
- డీలర్లకు తూకం వేయకుండా బస్తాల చొప్పున బియ్యం పంపిణీ
- మెమో ఇచ్చిన సక్రమంగా పంపిణీ చేయని బియ్యం
- అసహనం వ్యక్తం చేస్తూ ఆందోళనకు సిద్ధమవుతున్న డీలర్లు

మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్ 15 (జనంసాక్షి) : జిల్లాలోని రేషన్ షాపులకు ఎంఎల్ఎస్ పాయింట్ గోదాంల నుండి ప్రతినెల రేషన్ షాపులకు గోదాం ఇన్‌ఛార్జి రేషన్ బియ్యం పంపిణీ చేస్తుంటారు. రేషన్ షాపులకు పంపిస్తున్న రేషన్ బియ్యం తూకంలో ప్రతి నెలా తేడా వస్తుందని రేషన్ డీలర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంచిర్యాల జిల్లా నస్పూర్ మండలంలోని సీసీసీ కార్నర్ సమీపంలో ఉన్న మండల్ లెవల్ స్టాక్ పాయింట్ గోదాం నుండి ప్రతినెల 5 మండలాల సంబంధించిన 142 మంది రేషన్ డీలర్లకు ఇక్కడ నుండి గోదాం ఇంఛార్జ్ అమృత్ కుమార్ రేషన్ షాపులకు బియ్యాన్ని పంపిస్తుంటారు. ఎస్ డబ్ల్యు సి గోదాం నుండి ఎంఎల్ఎస్ పాయింట్ గోదాం కు ప్రతినెలా దాదాపు 15 వేల క్వింటాళ్ల బియ్యం సరఫరా అవుతుంటాయి. ఎస్ డబ్ల్యు సి గోదాం నుండి ఎంఎల్ఎస్ పాయింట్ గోదాంకు ప్రతినెల బియ్యం పంపిణీ లో భాగంగా ప్రతి 50 కిలోల బస్తాకు గన్ని సంచి తూకం క్రింద దాదాపు 600 గ్రాముల బియ్యం అదనంగా లోడ్ చేసి పంపిస్తుంటారు .

అదే రేషియాలో సదరు గోదాం ఇంచార్జ్ ప్రతి డీలర్ కోటా బియ్యం ప్రకారం ప్రతి గన్ని సంచి తూకం క్రింద 600 గ్రాముల బియ్యం అదనంగా పంపించాలి .కాని ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్ చార్జ్ అమృత్ కుమార్ మాత్రం డీలర్లకు గన్నీసంచుల తూకం క్రింద అదనంగా 600 గ్రాముల బియ్యం పంపిణీ చేయాల్సి ఉండగా అలా ఇవ్వకుండా క్వింటాలుకు రెండు సంచుల చొప్పున బస్తాల ప్రాతిపాదికన రేషన్ షాపులకు బియ్యం పంపిస్తున్నాడని రేషన్ డీలర్లు పేర్కొన్నారు పంపిన బియ్యం బస్తాలలో సైతం కొన్ని సంచులలో 10 నుండి 11 కిలోల బియ్యం తక్కువగా ఉంటున్నాయని డీలర్లు పలుమార్లు గోదాం ఇన్చార్జి కు చెప్పినప్పటికీ పట్టించుకోవడంలేదని డీలర్లు ఆరోపించారు. ప్రతి నెల 5 క్వింటాల బియ్యం చొప్పున తక్కువ ఇవ్వడం జరుగుతుందని డీలర్లు పేర్కొంటున్నారు.

డీలర్ అసోసియేషన్ జిల్లా మాజీ ప్రెసిడెంట్ రవీందర్ రావు జనంసాక్షి ప్రతినిధితో మాట్లాడుతూ రేషన్ షాపుకు బియ్యం పంపేముందు తూకం వేసి పంపాలి . కానీ గోదాం ఇన్చార్జ్ తూకం వేయకుండా బస్తాల చొప్పున పంపిస్తున్నాడని పేర్కొన్నారు . బియ్యం లోడ్ దించుకున్న తర్వాత బియ్యం బస్తాలను తూకం వేయగా 50 కిలోలు ఉండాల్సిన బియ్యం బస్తాలు కొన్ని సంచులలో 40 కిలోలు ఉన్నాయని పేర్కొన్నారు . ప్రతినెల ఇలానే తక్కువ బియ్యం పంపిస్తూ డీలర్లను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని పేర్కొన్నారు . తక్కువ వస్తుందని చెప్పినప్పటికీ గోదాం ఇన్చార్జి పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు. వచ్చేనెల ఎం ఎల్ ఎస్ పాయింట్ గోదాం ముందు గోదాం ఇన్చార్జ్ కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపడతామని తెలిపారు . ఇదే అంశంపై ఎం ఏల్ ఎస్ గోదాం పరిధిలోని అన్ని మండలాల డీలర్ అసోసియేషన్ మండల అధ్యక్షులతో మాట్లాడినట్టు ఆయన తెలిపారు .అతని రేషన్ షాపు కు వచ్చిన కొన్ని బియ్యం బస్తాలను తూకం వేయగా తీసిన ఫోటోలతో కూడిన ఆధారాలు అందజేశారు . ఎస్ డబ్ల్యు సి గోదాం నుండి ఎం ఎల్ ఎస్ గోదాంకు వచ్చిన బియ్యానికి సంబంధించిన తూకం రసీదులను సైతం పంపించారు. ఎస్ డబ్ల్యు సి గోదాం నుండి తూకం వేసి బియ్యాన్ని ఎమ్ ఎల్ ఎస్ గోదాం ఇన్చార్జి లిఫ్ట్ చేసుకుంటున్నాడని అలాగే అదే పద్ధతి ప్రకారం మా డీలర్లకు బియ్యం మిగతా 7లో..

# బేకరీ, హోటళ్ల మాయాజాలం

- నాణ్యతా ప్రమాణాలు శూన్యం, అధిక ధరలు జేబుకు చిల్లు,
- గడువు ముగిసిన పదార్థాలతో చిన్నారుల ఆరోగ్యానికి హాని
- కనిపించని ఫుడ్ సేఫ్టీ అధికారులు!



నెక్కొండ (జనంసాక్షి) : నెక్కొండ మండల కేంద్రంలోని పరిసర ప్రాంతాల్లో పుట్టగొడుగుల్లా వెలిసిన బేకరీలలో నాణ్యతా ప్రమాణాలు పూర్తిగా లోపించాయని, అధిక ధరలతో వినియోగదారులను దోచుకుంటున్నారని స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాణ్యత శూన్యంగా ఉన్నప్పటికీ, ధరలు అధికంగా ఉండడంవల్ల తమ జేబులకు చిల్లు పడుతోందని ఆవేదన చెందుతున్నారు. ముఖ్యంగా, ఈ బేకరీలలో వాడే ప్రమాదకర రంగులు, కెమికల్స్, గడువు తేదీ ముగిసిన పదార్థాలు చిన్నారుల ఆరోగ్యానికి తీవ్ర హాని కలిగించే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. హొటల్లో టిఫిన్ సెంటర్లలో పరిశుభ్రత పాటించకుండా బేకరీలలో పిల్లల తల్లిదండ్రులు కొనుగోలు చేసే కేకులు, బన్నులలో నాణ్యత లేకపోవడం, గడువు తీరిన వస్తువులను వాడడం పట్ల వారు మండిపడుతున్నారు. ఉత్పత్తి కేంద్రాలు మారుమూల ఉంచి, ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలను ఏమాత్రం పట్టించుకోకుండా ఉత్పత్తులను తయారు చేస్తున్నారని, అందమైన అలంకరణలతో ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. బేకరీలలో వాడుతున్న రంగులు, ఇతర పదార్థాలకు గడువు తేదీ ఉందా లేదా అనే విషయంపై తీవ్ర అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అమ్ముడుపోని కేకులు, బన్నులను రోజుల తరబడి నిల్వ ఉంచి అమ్మడం వల్ల వాటికి ఫంగస్ వ్యాపిస్తోంది. పసుపు రంగు ఫంగస్‌ను కప్పిపుచ్చడానికి కేకులకు అదే రంగు వేసి అమ్ముతున్నారని, వీటిని తినడంవల్ల చిన్న పిల్లలు సహా అందరూ అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉందని స్థానికులు వాపోతున్నారు. పరిస్థితి ఇంత దారుణంగా ఉన్నప్పటికీ, ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించకుండా చోద్యం చూస్తున్నట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. వినియోగదారుల ఆరోగ్యం, ముఖ్యంగా చిన్నారుల భద్రత దృష్ట్యా అధికారులు తక్షణమే స్పందించి, నాణ్యతా లోపాలు ఉన్న బేకరీలపై హొటల్ లపై ఫుడ్ సేఫ్టీ అధికారుల ఊసే లేకుండా పోయిందని మండలానికి వచ్చి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఆలయ పూజారిపై అత్యాచార ఆరోపణలు

**బెల్లంపల్లి, అక్టోబర్ 15, (జనంసాక్షి)** : బెల్లంపల్లి మండలం కన్నాల శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ప్రధాన అర్చకులుగా వ్యవహరిస్తున్న శ్రీరాంబట్ల వేణుగోపాల శాస్త్రి ఒక మహిళ భక్తురాలిపై అత్యాచారయత్నానికి ఒడిగట్టిన ఉదంతం బుధవారం ఆలస్యంగా వెలుగు చూసింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 6న కుటుంబ సభ్యులతో కలిసి మహిళ బుగ్గ శివాలయానికి దర్శనం కోసం వచ్చింది. తనకు సంతానం కలగడం లేదని, ఇందుకోసం శివాలయంలో రాజరాజేశ్వరునికి మొక్కు చెల్లించి పూజలు నిర్వహించేందుకు వచ్చినట్లు ప్రధాన అర్చకులైన వేణుగోపాల శాస్త్రికి తెలిపింది. దీంతో తాను ఇంటికి వచ్చి పూజ చేస్తానని ఆ మహిళను నమ్మించారు. మరుసటి రోజు ఉదయమే అర్చకుడు శ్రీరాంబట్ల వేణుగోపాల శాస్త్రి సదరు మహిళ ఇంటికి వెళ్లి పూజలు నిర్వహించేందుకు వచ్చినట్లు తెలిపారు. ఇంట్లో ఉన్న ఆమె తల్లిని బయటకు పంపించారు. మహిళను ఇంట్లోకి తీసుకెళ్లి తలుపు గడియ పెట్టి ఒళ్లంతా పసరు రాయాలని ఒత్తిడి చేశారు. పసరు తాను రాసుకుంటారని మహిళ చెప్పినప్పటికీ వినకుండా తన చేతులతోనే ఒళ్లంతా రాయాలని అప్పుడే నీకు పిల్లలు పుడతారని మహిళను బెదిరించాడన్నారు. మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ అత్యాచారయత్నానికి ప్రయత్నించాడని, సదరు మహిళ పూజారిని నెట్టేసి తలుపు గడియ తీసుకొని బయటకు వచ్చి తన తల్లికి జరిగిన విషయం చెప్పింది. విషయం బయటకు పొక్కడంతో పూజారి శ్రీరాంభట్ల వేణుగోపాల శాస్త్రి అక్కడి నుండి వెళ్లిపోయారు. వారం రోజులుగా మానసిక వేదన గురైన బాధితురాలు తన కుటుంబ సభ్యులకు, స్నేహితురాళ్లకు జరిగిన విషయం తెలిపింది. బాధితురాలి కుటుంబ సభ్యులు పూజారి శ్రీరాంబట్ల వేణుగోపాల శాస్త్రి పై కఠిన చర్యలు తీసుకోవాలని దేవాదాయ, ధర్మాదాయ శాఖ కార్యనిర్వహణాధికారికి ఫిర్యాదు చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నారు. గతంలోను పూజారి శ్రీరాంభట్ల వేణుగోపాల శాస్త్రి మహిళలను వేధించినట్లు పలు ఆరోపణలు ఎదుర్కొని సస్పెన్షన్ కు గురయ్యారు. ఈ విషయమే ఈవో బాపిరెడ్డిని సంప్రదించగా అర్చకులు వేణుగోపాల శాస్త్రిపై బాధిత మహిళ కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడం వాస్తవమేనని తెలిపారు.

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**పరకాల, అక్టోబర్ 15 (జనంసాక్షి):** అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండ భవాని నగర్ లోని తన నివాసం నందు 17 వ డివిజన్ పరిధిలోని అర్హులైన 43 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నెరవేరుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. పారదర్శకంగా ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక జరిగిందని ప్రలోభాలకు, పైరవీలకి తావు ఉండదు అని అన్నారు.ప్రభుత్వం సూచించిన నిబంధన మేరకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు.గత ప్రభుత్వ పాలకుల నిర్వాహకం వల్ల ధనిక రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వద్దని, ఎవరైనా తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలను అందుకున్న లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణ పనులు చేపట్టాలని అన్నారు.

## పుష్కర ఘాట్ వద్ద పారిశుద్ధ్య పనులు



**కాళేశ్వరం , అక్టోబర్ 15 ,(జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలోని సాధారణ పుష్కర ఘాట్ వద్ద నెలకొన్న చెత్త చెదారాన్ని పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది తొలగించారు. గత కొన్ని రోజులుగా గోదావరీ నదీ ప్రవాహం పెరుగుతూ తగ్గుతూ ఉం డడం వల్ల ఘాట్ వద్ద భారీగా చెత్త ఏర్పడింది. దీంతో పంచాయతీ సిబ్బంది చెత్తను తొలగించి పుష్కర ఘాట్ ను శుభ్రపరిచారు. కాళేశ్వరం కు వస్తున్న భక్తులు నదిలో బట్టలు , ప్లాస్టిక్ కవర్లు , దేవుని పటాలు వదిలిపెడుతూ ఉండడంతో నది తీరం దుర్గంధ భరితంగా తయారైంది. దీంతో పంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడు శానిటేషన్ పనులు నిర్వహిస్తూ నది తీరాన్ని శుభ్రంగా ఉంచుతున్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేసిన ఇల్లందుల రాజనారాయణ



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 15 (జనంసాక్షి) :** స్టేషన్ ఘనాపూర్ మున్సిపాలిటీ పరిధి 6 వార్డులో నక్క సత్తెమ్మ ఇటీవల మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ ఇల్లందుల ప్రతాప్ కుమారుడు ఇల్లందుల రాజనారయణ బుధవారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబానికి 50 కిలోల బియ్యం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలలో నక్క కుమార్,శీను, మల్లేష్, కొలిపాక వేణు, మాజీ వార్డ్ మెంబర్ గట్టు సురేష్, ఇల్లందుల రాజు, నీల రాజు, నేపాల్, పాల్గొన్నారు.

# 18న బీసీల రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయండి

**పరకాల, అక్టోబర్ 15 (జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ల కోసం బీసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ ఆధ్వర్యంలో జరగనున్నరాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు,విద్యావేత్త సిరికొండ శ్రీనివాసాచారి పిలుపునిచ్చారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం తీసుకువచ్చిన జీ ఓ 9 కు సంపూర్ణ మద్దతు తెలుపుతూ ,రిజర్వేషన్ ల బిల్లును షెడ్యూల్ 9 లో చేర్చాలని ఇందు కోసం కేంద్రప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. 30 బీసీ సంఘాల వాదనలు వినకుండా ఎన్నికల షెడ్యూల్ విడుదలచేసిన తరువాత హైకోర్ట్ స్టే ఇవ్వడం బీసీ లను మోసం చేయడమేనని అన్నారు.రిజర్వేషన్ సాధించేవరకు తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు కొసం చేసిన తరహ ఉధృతమైన ఉద్యమాలు, పోరాటాలు సాగిస్తామని తెలిపారు.ఇందుకోసం ఈ నెల 18 న రాష్ట్ర వ్యాప్తంగా జరుగు బీసీ ల బంద్ ను అన్నివర్గాల ప్రజలు, కులాలు, మతాలకు అతీతంగా స్వచ్ఛందంగా బంద్ పాటించి,సహకరించి బంద్ ను విజయవంతం చేయగలరని డా.సిరికొండ శ్రీనివాసచారీ కోరారు. ఈ కార్యక్రమము లో బీసీ రాష్ట్ర నాయకులు ఎడ్ల



సుధాకర్,బసాని సోమరాజుపటేల్,డా.శివదేవ్,సూత్రపు శివాజీగణేష్ నాయి, సూర సతీష్ పటేల్,అల్లం మధుసూదన్ ముదిరాజ్, మహిళా నాయకులు దుంపేటి యశోద,మౌనిక,తూముల అనిత,లక్కం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన మాక్ పోలింగ్

- గణపురం ఉన్నత పాఠశాలలో ఆకట్టుకున్న 'మాక్ పోలింగ్'
- పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేసు సతీష్ కుమార్

**గణపురం, అక్టోబర్ 15 (జనంసాక్షి):** మాక్ పోలింగ్ తో విద్యార్థుల్లో రాజకీయ స్పృహ పెంపొందుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేసు సతీష్ కుమార్ అన్నారు. గణపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన 'మాక్ పోలింగ్' కార్యక్రమం విద్యార్థుల్లో ప్రజాస్వామ్య వ్యవస్థ పై అవగాహన కలిగింది.సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు హేమలత, దేవేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం, నిజమైన ఎన్నికల ప్రక్రియను అనుకరిస్తూ ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల నుంచి ఐదుగురు విద్యార్థులు వివిధ పదవుల కోసం నామినేషన్లు దాఖలు చేయగా, వీరిలో ముగ్గురు అభ్యర్థులు పోటీలో నిలిచారు. ఈ ముగ్గురు విద్యార్థులకు ఎన్నికల గుర్తులు కేటాయించి, పోలింగ్ ప్రక్రియను నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులంతా ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఓటింగ్ ప్రక్రియ, బ్యాలెట్ విధానం, ఓటరు హక్కులు, గోప్యత, ఎన్నికల నియమావళి వంటి అంశాలపై విద్యార్థులకు వివరణాత్మక అవగాహన కల్పించారు. విద్యార్థులు ఓటర్లు, పోలింగ్




అధికారులు, ఎన్నికల ఏజెంట్ల పాత్రలను పోషిస్తూ, ఎన్నికల వాతావరణాన్ని అనుభవపూర్వకంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం దేసు సతీష్ కుమార్ మాట్లాడుతూ ఈ మాక్ పోలింగ్ ద్వారా విద్యార్థులలో రాజకీయ స్పృహను, బాధ్యతాయుత ఓటింగ్ పట్ల ఆసక్తిని పెంచుతాయని, భవిష్యత్‌లో బాధ్యతాయుత ఓటర్లుగా మారేందుకు ఈ కార్యక్రమం విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని అవగాహన పెంపొందుతుందని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భరత్ కుమార్, కుమారస్వామి, శాకీరాబేగం, రాంబాబు, రమేష్, శ్రీనివాస్, దిల్ షాద్, పీడీ సరిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## బేతంచెర్ల పాఠశాలలో ఘనంగా అబ్దుల్ కలాం 94వ,జయంతి వేడుకలు

### ప్రధానోపాధ్యాయులు ముయ్యబోయిన వెంకన్న

**గూడూరు,అక్టోబర్ 15 (జనంసాక్షి):** అబ్దుల్ కలాం ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ,ఆయన అడుగుజాడల్లో మనమందరం నడవాలని ప్రధానోపాధ్యాయులు ముయ్యబోయిన వెంకన్న అన్నారు. బుధవారం గూడూరు మండలంలోని బేతంచెర్ల గ్రామంలోని జిపిఎస్ ప్రాథమిక పాఠశాలలో ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతి సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు. ప్రధానోపాధ్యాయులు వెంకన్న మాట్లాడుతూ అబ్దుల్ కలాం ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ, ఆయన అడుగుజాడల్లో నడవాలని అన్నారు.అబ్దుల్ కలాం 15 అక్టోబర్ 1931 సంవత్సరంలో తమిళనాడు రాష్ట్రం రామేశ్వరంలో జన్మించాడని, తండ్రి జైనులబద్దీన,తల్లి ఆసియమ్మ,అబ్దుల్ కలాం ఒక పేద కుటుంబంలో జన్మించడం వలన చిన్న వయసులోనే పని చేయడం ప్రారంభించాడని అన్నారు.1997 సంవత్సరంలో భారతరత్న పురస్కారం పొందాడని,40 విశ్వవిద్యాలయల నుండి ఏడు డాక్టర్ రేట్లు పొందాడని,భారత ప్రభుత్వం 1981 సంవత్సరంలో పద్మభూషణ్,1997లో భారతదేశపు అత్యున్నత పౌర భారతరత్నను పొందాడని, 11వ,రాష్ట్రపతిగా కలాంను మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా పిలుస్తారని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యుడు రేగ సాంబయ్య, అంగన్వాడి ఆయా కొట్టెం పూలమ్మ,విద్యార్థులు, పాల్గొన్నారు.



## అబ్దుల్ కలాం ఆశయ సాధనకై కృషి చేయాలి



**నల్లబెల్లి, అక్టోబర్ 15 (జనంసాక్షి):** మాజీ భారత రాష్ట్రపతి, శాస్త్రవేత్త డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఆశయ సాధనకై మనమందరం కృషి చేయాలని హన్మకొండ, వరంగల్ న్యూస్ పేపర్ డిస్ట్రిబ్యూషన్ అసోసియేషన్ అధ్యక్షుడు బొడిగె శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం హన్మకొండ పబ్లిక్ గార్డెన్‌లో అబ్దుల్ కలాం జన్మదిన వేడుకలను హన్మకొండ, వరంగల్ న్యూస్ పేపర్ డిస్ట్రిబ్యూషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం చిన్నతనంలోనే పేపర్ బాయ్ గా పని చేస్తూ అనేక కష్టనష్టాలను అధిగమించి దేశం గర్వించదగ్గ వ్యక్తిగా ఉన్నత శిఖరాలను అధిరోహించాడని కొనియాడారు.పేపర్ ఏజెంట్ల కష్టానికి తగ్గ ఫలితం లభించడం లేదని, అందుకు పత్రిక యాజమాన్యాలు పేపర్ కమిషన్ ను 40% పెంచాలని డిమాండ్ చేశారు. ఈ పేపర్ లో వార్తలను మధ్యాహ్నం ఒంటి గంట తర్వాత రిలీజ్ చేయాలని తెలిపారు. ఆదివారం, పండుగ సమయాలలో వచ్చే మ్యాగ్జిన్ ను జతపరిచినందుకు గాను అదనపు చార్జీలను అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి బాసాని శ్రీధర్, ఉపాధ్యక్షుడు బోడ ప్రసాద్, రాష్ట్ర కమిటీ సభ్యులు వెన్న రవి, కుడికాల ప్రసాద్, కార్యవర్గ సభ్యులు లోకుల దేవేందర్, కె.వి సునీల్ చౌదరి, చిర్ర రమేష్ గౌడ్, దురిశెట్టి రమేష్, నానవేని రాజు, సంఘ సభ్యులు యాపశెట్టి లక్ష్మణ్, చిర్ర రాజు గౌడ్, లక్ష్మారెడ్డి, రమేష్, నివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల పరిశీలన బృందాల ఏర్పాటును విరమించుకోవాలి




**తొర్రూరు , అక్టోబర్ 15 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసేందుకు ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసే తనిఖీ బృందాలను విరమిం చుకోవాలని టీఎస్ యుటిఎఫ్ మానుకోట జిల్లా అధ్యక్షులు మురళి కృష్ణ ప్రభుత్వాన్ని కోరారు డివిజన్ కేంద్రంలోని ఉపాధ్యాయ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశానికి మండల అధ్యక్షులు నాగమల్లయ్య అధ్యక్షత వహించగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయులు తరగతి గదుల్లో విద్యను బోధించవలసి ఉండగా పాఠశాలల తనిఖీ పేరుతో రాష్ట్రవ్యాప్తంగా 168 బృందాల ను ఏర్పాటు చేయడం వలన 1473 మంది ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బడికి దూరం అవుతారని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికే పరిశీలనాధికారులు విద్యాధి కారులు ఉపవిద్యాధికారులు జిల్లా శాఖ అధికారులు శాశ్వత ప్రతిపాదికన నియ మించకపోవడం వలన పాఠశాలల పరిశీలన రోజుకు తగ్గిపోతున్నదని శాశ్వత ప్రతిపాదికన నిర్మించవలసిన స్థితిలో పాఠశాలల పరిశీలన బృందాల పేరుతో పని చేస్తున్న ఉపాధ్యాయులతో వీటిని ఏర్పాటు చేయడం ద్వారా బోధన చేసేటువంటి ఉపాధ్యాయుల కొరత ఏర్పడి విద్యార్థులకు నాణ్యమైన బోధన అందే పరిస్థితి లేదు. ఈ బృందాలతో కూడా పైరవీలకు అధికారులకు అనుకూలంగా ఉండే ఉపాధ్యా యులకు అవకాశం ఇచ్చే పరిస్థితులు కూడా ఉన్నాయని ఈ ప్రయత్నాన్ని వెంటనే విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు తనిఖీ బృందాల్లో పనిచేయడానికి వెళుతున్నటువంటి వారి స్థానాల్లో మరి కొంతమందిని డిప్యూటేషన్ మీద పంపడం ఇదంతా పాఠశాలలను నిర్వీర్యం చేయడానికి చేస్తున్న ప్రయత్నంలో భాగమేనని అన్నారు ఇప్పటికే పాఠశాల విద్యాశాఖ మీద ఎన్జీవోల యొక్క పెత్తనాన్ని చూస్తు న్నాం ప్రతిరోజు ఏదో ఒక ట్రైనింగ్ పేరుతో ఉపాధ్యాయులను బడికి దూరం చేస్తు న్నారని అనేక రకాలైనటువంటి ప్రోగ్రాంలో కాంపిటీషన్‌తో ర్యాలీలతో పాఠశాలలు సక్రమంగా నడిచే పరిస్థితి కనబడలేదని ఈ పరిస్థితుల్లో తనకి బృందా లను విరమి ంచే కార్యక్రమాన్ని వెంటనే ఆపాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధా న కార్యదర్శి యాకూబ్ ఎండి రఫీ చైతన్య శంకర్ రాధాదేవి మల్లయ్య యాకేందర్ సమతా మహేందర్ మహేష్ పల్లవి మమత విజయ శోభ పాల్గొన్నారు.

# నేటి యువత నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి

- కాకతీయ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ



**తొర్రూరు , అక్టోబర్ 15 (జనంసాక్షి):** నేటి యువత నాయకత్వ లక్షణాలను పెంపొందించుకొని దేశ పురోగతిలో కీలకపాత్ర పోషించాలని కాకతీయ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ అన్నారు. తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని దుబ్బ తండలో మహబూబాబాద్ తెలంగాణ గిరిజన సంక్షే మ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మునుకుంట్ల యాదలక్ష్మీ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం 5వ రోజున ఉదయం 5:30 గంటలకు శారీరక వ్యాయామ కార్యక్రమంలో భాగంగా నెల్లికుదురు కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి సహకారంతో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. తర్వాత ప్రత్యేక శిబిరాన్ని కాకతీయ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ నారాయణ సందర్శించి మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో యువత చదువుతోపాటు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకొని దేశ పురోగతిలో కీలక పాత్ర వహించా లని అన్నారు. ప్రపంచంలో అత్యధిక యువత కలిగిన ఏకైక దేశం భారతదేశం అని కావున భారతదేశం ఇతర దేశాలతో పోటీ పడడానికి యువత నాయకత్వ లక్షణాలను అందిపుచ్చుకోవాలని వాలంటీర్లకు సూచించారు. మత్తు పదార్థాల వాడకం మరియు మొబైల్ ఫోన్ వాడకం వల్ల యువత నిర్వీర్యం అవుతుందని, కావున యువత చెడు మార్గాలను విడిచి సద్గుణాలను పెంపొందిం చుకోవాలని తెలిపారు. దేశ భవిష్యత్తు యువతపైనే ఆధారపడి ఉందని కావున యువత అన్ని రంగాలలో ముందున్నప్పుడే మన దేశం అభివృద్ధి మార్గంలో పయని స్తుందని వాలంటీర్లకు సూచించారు. అనంతరం అడ్వకేట్ అశోక్,మాదగాని నాగ రాజు సహకారంతో వాలంటీర్లకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు తన హక్కులు, బాధ్యతలు, చట్టపరమైన పరిజ్ఞానం కలిగి ఉండడం ద్వారా మాత్రమే సమాజంలో సమానత్వం, న్యాయం నెలకొంటుందని, రాజ్యాంగం మనందరికీ రక్షణగా నిలుస్తుందని తెలిపా రు. విద్యార్థులు చట్టాలను తెలుసుకొని వాటిని పాటించడం ద్వారా భవిష్యత్తులో చట్టబద్ధమైన పౌరులుగా ఎదుగుతారని అన్నారు. అలాగే మహిళల హక్కులు, బాలల సంరక్షణ చట్టాలు, సైబర్ నేరాల నివారణ, వినియోగదారుల హక్కులు వం టి అంశాలపై కూడా వివరంగా చర్చించారు. చట్టాల గురించి అవగాహన కలిగితే మోసపోవడం, అన్యాయం జరగడం వంటి పరిస్థితులను నివారించవచ్చని సూచిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ఎస్ఎస్ కన్వీనర్ మర్యకట్ల అనిల్ కుమార్, మై భారత్ వరంగల్ కన్వీనర్ చింతల అన్వేష్, ఆఫీస్ సిబ్బంది సతీష్, సమత డిగ్రీ కాలేజ్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తండా హరీష్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఝాన్సీ, త్రిష, నవ్య, సాగరిక, ప్రవంతి, స్పందన, దివ్య, మౌనిక పాల్గొన్నారు.

# పోషకాహార లోపాన్ని నివారించాలి

## జిల్లా సంక్షేమ అధికారి మల్లేశ్వరి

**చిట్యాల, అక్టోబర్ 15 (జనంసాక్షి):** గర్భిణీలు, బాలింతలు సమతుల్య ఆహారం తీసుకొని పోషకాహార లోపాన్ని నివారించాలని జిల్లా ఇంచార్జ్ సంక్షేమ శాఖ అధికారి మల్లేశ్వరి అన్నారు. ఈ మేరకు బుధవారం పోషణ మాసం ఉత్సవాలలో భాగంగా మండలంలోని ఏలేటి రామయ్యపల్లె ఏలేటి రామయ్య పల్లెలో అంగన్వాడీ టీచర్ ప్రతిభ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పోషకాహార లోపాన్ని రక్తహీనతను, మాతృ మరణాలను ,శిశు మరణాలను తగ్గించేందుకు సేంద్రియ ఎరువులు వాడే కూరగాయలతో ఆహారం తీసుకోవాలని తెలి పారు.అలాగే వెయ్యి రోజుల ప్రాముఖ్యతను గర్భిణీ దశ నుండి రెండు సంవత్సరాల వరకు తీసుకునే జాగ్రత్తలను వివరించి పలు సలహాలు సూచనలు చేశారు . అనంతరం నలు గురు పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఏపిఎం రాజేందర్, పంచాయతీ సెక్రటరీ దేవేందర్, సూపర్వైజర్ జయప్రద, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.



# స్టేట్ బార్ అసోసియేషన్‌లో మొదటి

## ప్రాధాన్యత ఇవ్వండి

### అల్లం నాగరాజు




**ములుగు, అక్టోబర్ 15 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో రానున్న రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల సందర్భంగా ములుగు జిల్లా బార్ అసోసియేషన్ న్యాయవాదులను ఓటు అభ్యర్థించిన స్టేట్ బార్ కౌన్సిల్ అభ్యర్థి న్యాయ వాది అల్లం నాగరాజు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆశీర్వదించి గెలిపిస్తే న్యాయవాదుల సమస్యలపై నిబద్ధత తో నిజాయితీగా న్యాయవాదులం దరిని కుటుంబ సభ్యులుగా కలుపుకొని సమస్యలు పరిష్కరిస్తానని న్యాయవాదులకు దక్కాల్సిన హక్కుల సాధనకై పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ములుగు బార్ అసోసియేషన్ ప్రేసిడెంట్ న్యాయవాది వేణుగోపాల చారి,బార్ అసోసియేషన్ సభ్యులు న్యాయ వాదులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్యశాఖలో కాంట్రాక్టు

## ఉద్యోగుల భర్తీ

- జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్



**మహబూబాబాద్ బ్యూరో , అక్టోబర్ 15 (జనంసాక్షి):** జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో జాతీయ ఆరోగ్య మిషన్ పథకంలో భాగంగా కాంట్రాక్ట్ పద్ధతి లో నియమించేందుకు ఎం.ఎల్.హెచ్.పి, ఎం.హెచ్.ఎన్, స్టాఫ్ నర్స్, ఎన్.సి.డి స్టాఫ్ నర్స్ పోస్టులను రోస్టర్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం తుది జాబితాలో ఎంపిక కాబడిన అభ్యర్థులకు జిల్లా కార్యాలయంలో బుధవారం రోజున కౌన్సిలింగ్ నిర్వహించి, ఎంఎల్ హెచ్ పి లను ముగ్గురిని, ఎస్ సి డి స్టాఫ్ నర్సులు ఎనిమిది మందిని, ఎంహెచ్ఎస్ స్టాఫ్ నర్స్ ఇద్దరికి, పోస్టింగ్ ఆర్డర్స్ ఇవ్వడం జరిగిందని జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి రవి రాథోడ్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

# బచ్చన్ స్కూల్లో గాజుల పండుగ



**నిర్మల్ టౌన్, అక్టోబర్ 15, (జనం సాక్షి) :** బచ్చన్ సంస్కార్ పాఠశా లలో మహిళా ఉపాధ్యాయులు అంద రు కలిసి బుధవారం గాజుల సవ్వడి జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థులు రంగురంగుల గాజులు వేసు కొని, చేతులకు మెహిందీ పెట్టుకుని ఎం తో ఉత్సాహంగా జరుపుకున్నారు. తెలం గాణ సంస్కృతి ఉట్టిపడేలా అంగరం గవైభవంగా చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అయ్యగారు ,డైరెక్టర్ శ్రీధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఈనెల 18న తెలంగాణ రాష్ట్ర బంద్

## జయప్రదం చేయాలి



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 15 (జనంసాక్షి) :** ఈనెల 18న తెలంగాణ రాష్ట్ర బంద్ ను జయప్రదం చేయాలని జనగామ జిల్లా బిసి రాజ్యాధి కార సమితి ప్రచార కార్యదర్శి, సీనియర్ జర్నలిస్ట్ చింతకింది కృష్ణ మూర్తి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం ఇస్తామన్న 42 శాతం రిజర్వే షన్ల అమలు కోసం బందుకు పిలుపునిచ్చామని తెలి పారు. రాష్ట్రం లోని రెండు న్నర కోట్ల బీసీలు అందరూ బందుకు సహకరించాలని మన భవిష్యత్ తరాల కోసమే బంద్ అని తెలిపారు. మనకు జరుగు తున్న విద్య, రాజకీయ, సామాజిక రంగాలలో సమా న వాటా కోసం భవిష్యత్తులో ఉవ్వెత్తున ఉద్యమం జరుగుతుందని అన్నారు.

# ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



**చిట్యాల, అక్టోబర్ 15 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని కాకతీయ హైస్కూల్లో పాఠశాల కరస్పాండెంట్ రాజ్ మహమ్మద్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం 94 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన ఈ సందర్భ ంగా మాట్లాడుతూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని విద్యార్థు లకు బోధించే వారిని తెలిపారు. విద్యార్థులు అబ్దుల్ కలాం ను ఆదర్శ ంగా తీసుకొని దేశానికి సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ అజీజ్ కు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 15 (జనంసాక్షి):** తవక్కల్ విద్యా సంస్థల అధినేత అబ్దుల్ అజీజ్ కు కలాం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ వరించింది. మాజీ రాష్ట్రపతి, భారతదేశ సైన్స్ పితామహుడు అబ్దుల్ కలాం 94 వ జన్మదిన సందర్భంగా హైదరాబాద్ రవీంద్ర భారతిలో బుధవారం నిర్వహించిన కలాం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రధానోత్సవంలో గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మాజీ చేతుల మీదుగా అజీజ్ అవార్డును అందుకున్నారు. గత 25 సంవత్సరాలుగా పట్టణంలో విద్యారంగంలో సేవలు అందిస్తున్న అజీజ్ ను ఈ అవార్డుకు ఎంపిక చేయడం గర్వంగా ఉందని తవక్కల్ పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, విద్యార్థులు, తల్లి తండ్రులు అజీజ్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజలు ఉచిత కంటి పొర శస్త్ర చికిత్స శిబిరమును ఉపయోగించుకోవాలి

### జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీస్



**ములుగు ప్రతినిధి, అక్టోబర్ 15(జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ పి, సంజోష్ ఫౌండేషన్ వ్యవస్థాపకులైన సినీ నటులు సంజోష్ హరి, హైకోర్టు అడ్వకేట్, దిశా లా ఫర్మ్ వ్యవస్థాపకులు ప్రముఖ న్యాయవాది పూజారి నాగేశ్వరరావు తో కలిసి ఉచిత కంటిపొర చికిత్స కు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అక్టోబర్ 22 నుండి అక్టోబర్ 30 వరకు ములుగు జిల్లా ఏటూరునాగారం లోని గిరిజన భవన్ లో ఉపేంద్ర రాచుపల్లి శిల్ప సహకారంతో సంజోష్ ఫౌండేషన్ స్థాపకుడు యాక్టర్ సంజోష్, శంకర నేత్రాలయ మెసు (ఎంఈఎస్యు), చెన్నై వారు సంయుక్తంగా ఏటూరునాగారం లోని గిరిజన భవన్ లో ఉచిత కంటి పొర చికి త్స శిబిరమును నిర్వహిస్తున్నారని తెలియజేశారు. జిల్లా ఎస్పీ ఈ సేవా కార్యక్ర మం పై ఆనందం వ్యక్తం చేస్తూ, గ్రామీణ ప్రజలకు ఈ మొబైల్ కంటి శస్త్రచికిత్స శిబిరం ఎంతో మేలు చేస్తుందని తెలియజేశారు. ములు గు జిల్లా ప్రజలు ఈ ఉచిత చికిత్స శిబిరంను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా నుండి ఒక మంచి నటుడిగా ఎదిగి జిల్లా గ్రామీణ ప్రాంత ప్రజల కు అండగా ఉండాలని ముందుకు వచ్చి ఉచిత చికిత్స శిబిరమును నిర్వహిస్తున్న సినీ నటుడు సంజోష్ ను జిల్లా ఎస్పీ అభినందిచారు.

## తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన సబ్ కలెక్టర్



**బెల్లంపల్లి, అక్టోబర్ 15, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని బుధవారం బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనో జ్ సందర్శించారు. కార్యాలయ రికార్డులను పరిశీలించారు. భూ భారతి, సాధాబై నామా పనుల పురోగతిపై తహసీల్దార్ శ్రీనివాస్ ను అడిగి తెలుసుకున్నారు. భూ సంబంధిత పనులను రికార్డులకు అనుగుణంగా పరిశీలించి సత్వరమే పరిష్కరిం చాలని ఆదేశించారు. వివిధ పనులపై ఆదేశాలు జారీ చేశారు. నెన్నెల శివారు సర్వే నెంబర్ 671, 672లో అటవీ, రెవెన్యూ వివాదంపై ఆరా తీశారు. వివాదా స్పద భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయన వెంట నాయబ్ తహసీల్దార్ ప్రకాష్, గిర్దవర్లు సులోచన రాథోడ్, దుర్గం వెంకటేష్, సర్వేయర్ దశరథం, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం



**బెల్లంపల్లి, అక్టోబర్ 15, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణం హనుమాన్ బస్తీకి చెందిన ఆటో డ్రైవర్ తోట రాజ్ కుమార్ గుండె పోటుతో మరణించగా వెంటనే స్పందించిన ఆటో యూనియన్ నాయకులు ఆర్థిక సాయం అందించారు. నిరుపేద ఆటో డ్రైవర్ తోట రాజ్ కుమార్ గుండెపోటుతో మరణించగా దహన సంస్కారాలకు డబ్బులు లేవని బాధపడుతుంటే ఆటో యూనియన్ నాయకులు అయిదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించి ఆదుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు రామ్ కుమార్, కోశాధికారి ఓరగంటి రవి, షేక్ సర్దార్ అలీ, హనుమాన్ బస్తీ ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# కబ్జాకు స్థలం చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించాలి

### బెల్లంపల్లి పట్టణ పరిరక్షణ కమిటీ డిమాండ్



**బెల్లంపల్లి, అక్టోబర్ 15, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణం పద్మశాలి భవన్ పక్కన కబ్జాకు గురవుతున్న స్థలం చుట్టు కాంపౌండ్ వాల్ నిర్మించాలని, పద్మశాలి భవన్ కాంపౌండ్ వాల్ కు నిర్మించిన రెండు గేట్లను తొలగించి సింగరేణి స్థలాన్ని పరిరక్షించాలని కోరుతూ బుధవారం బెల్లంపల్లి పట్టణ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మందమర్రి జనరల్ మేనేజర్ రాధా కిషన్ కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా బెల్లంపల్లి పట్టణ పరిరక్షణ కమిటీ నాయకులు మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో 1928వ సంవత్సరంలో బొగ్గు గనులు ప్రారంభించారని, పట్టణంలో అనేక బొగ్గు గనులతో కార్మిక బస్తీలతో నిండు పున్నమి చంద్రుల పట్నం వికసించేదని అన్నారు. సింగరేణి కంపెనీకి 80 సంవత్సరాలుగా సిరులు అందించిన పట్టణంలో బజార్ ఏరియాకు సౌత్ కలాస్కట్ బొగ్గు గని నడిపించిందని, ఈ గనికి ఆనుకొని క్యాంటీన్ ఎస్ఎంపి ఆఫీస్, కోల్ శాంపిల్ ఆఫీస్, సివిల్ డిపార్ట్మెంట్, ల్యాంప్ క్యాబిన్ కార్యాలయం కూడా ఉండేవని అన్నారు. కన్యకా పరమేశ్వరి దేవాలయము, పద్మశాలి ఫంక్షన్ హాలు స్థలంలో సివిల్ డిపార్ట్మెంట్ కాంట్రాక్టు క్యాజువల్ వర్కర్స్ ను డిస్ట్రిబ్యూషన్ చేసే ఆఫీస్, సిమెంట్ పోల్స్ సిమెంట్ ఇటుకలు ఈ స్థలంలో తయారు చేసే వారని వివరించారు. సింగరేణి అధికారులు గతంలో కొంత స్థలాన్ని రెండు దేవాలయాలకు ఇచ్చారని అన్నారు. పద్మశాలి భవన్ లో ఇప్పటికీ సింగరేణి యాజమాన్యం ఇచ్చిన స్థలం కాంపౌండ్ వాల్ లోపల ఇంకా ఖాళీ స్థలం ఉన్నప్పటికీ కాంపౌండ్ అవతలి స్థలాన్ని కబ్జా చేసే దురుద్దేశంతో కాంపౌండ్ వాల్ అవతల దేవుని విగ్రహాలు పెట్టి దేవుని పేరిట పూజలు చేయడం విడ్డురంగా ఉందని అన్నారు. సింగరేణి ఖాళీ స్థలాన్ని కబ్జా చేయడం సమంజసంగా లేదని, మసీదుకు ఇచ్చిన స్థలం కాకుండా పక్కన ఉన్న స్థలాన్ని కబ్జా చేస్తు నిర్మాణం చేస్తున్నారని, ఇది కూడా సమంజసంగ లేదని అన్నారు. సింగరేణి భూకబ్జా విషయంలో సింగరేణి యాజమాన్యం, ఎమ్మెల్యే వాస్తవాలను అర్థం చేసుకొని అట్టి స్థలాన్ని ఖాళీ చేయించడానికి చర్యలు తీసుకువాలన్నారు. అంతే తప్ప కబ్జాదారును ప్రోత్సహించడం ఏమాత్రం బావ్యం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ పరిరక్షణ కమిటీ సభ్యులు చిప్ప నరసయ్య, దాగాం మల్లేష్, ఆడెపు రాజమౌళి, బొల్లం తిలక్ అంబేద్కర్, సబ్బని రాజేంద్రప్రసాద్, గెల్లి రాయలింగు, గెల్లి జయరాం, ఎండీ అఫ్జల్, రత్నం రాజం, దేవసాని ఆనంద్, ఆడెపు మహేష్, పసులేటి వెంకటేష్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ సెంటర్‌లో ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

- బస్టాండ్ ఆవరణలో మొక్కలు నాటి,ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులలో రోగులకు పండ్లు పంపిణి
- ముఖ్య అతిధిగా గూడూరు సీఐ సూర్య ప్రకాష్.



**గూడూరు, అక్టోబర్15 (జనంసాక్షి):** ఏపిజే అబ్దుల్ కలాం ఆశయాలను, అయన అడుగు జాడలను మనమందరం ముందుకు తీసుకెళ్లాలని గూడూరు సీఐ సూర్య ప్రకాష్ అన్నారు.దివంగత మాజీ రాష్ట్రపతి,ప్రముఖ అంతరిక్ష శాస్త్రవేత్త ఏపీజే అబ్దుల్ కలాం 94వ,జయంతి వేడుకలను అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో బుధవారం అంబేద్కర్ సెంటర్ లో ఘనంగా నిర్వహించి,అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన సీఐ సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో బస్టాండు ప్రాంగణంలో మొక్కలను నాటి, అక్కడినుండి స్థానిక ప్రభుత్వ, ప్రైవేటు,ఆసుపత్రులలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈసందర్భంగా సిఐ సూర్యప్రకాష్ మాట్లాడుతూ దేశానికి అబ్దుల్ కలాం అందించిన సేవలను ఆదర్శనియమని అయన కొనియాడారు.ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో ఏర్పాటైన అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ వారియొక్క సభ్యుల ఆరోగ్య పరిరక్షణకు పాటుపడడంతోపాటు భవిష్యత్తులో మరిన్ని సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ముయ్యబోయిన వెంకన్న,ప్రధాన కార్యదర్శి ముక్తవరం సత్యనారాయణ, ఉపాధ్యక్షులు ఊకే లక్ష్మయ్య, మండల వెంకటేశ్వర్లు, నూనావత్ వీరన్న,పెనుక ప్రభాకర్,బత్తుల శ్రీనివాస్,కన్న వెంకటేశ్వర్లు,సంగెపు స్వామి, బీరం వెంకటరెడ్డి, అయిలబోయిన వీరయ్య, బుర్రి కొమరయ్య,ముంజాల పూర్ణచందర్,బట్టు సారయ్య, సిహెచ్ దేవేందర్రావు, పాల్గొన్నారు.

## జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం

**బెల్లంపల్లి, అక్టోబర్ 15, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద బుధవారం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ఈసందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని, ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని, దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా 2012 ఏప్రిల్ 13న ప్రారంబించామన్నారు. దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. నేడు 365వ సారి బాలాజీ ఈవెంట్స్ టెంట్ హౌస్ బెల్లంపల్లి సహకారం తో యాచకులకు, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా సుమారు 180 మందికి అన్నదానం చేశామన్నారు. ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కోసం మరింత మంది దాతలు ముందుకు రావాలని, సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత జనహిత సేవా సమితి ఉపాధ్యక్షుడు కొట్టె రమేష్, జనహిత సేవా సమితి కోశాధికారి కోడిపెల్లి గిరిప్రసాద్, ఉపాధ్యక్షుడు కందుల రాజన్న, కార్యవర్గ సభ్యుడు నిచ్చకోల గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.



## సిపిఆర్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం

### వైద్యాధికారి డాక్టర్ రుబీనా



**భీమదేవరపల్లి అక్టోబర్ 15 (జనంసాక్షి):** అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను రక్షించడంలో సి.పి.ఆర్ (కార్డియో పల్మనరీ రీసస్టిటేషన్) ఎంతో కీలకమని ఈ పద్ధతి పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రుబీనా తెలిపారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలోని పి.వి. రంగారావు గురుకుల పాఠశాలలో సోమవారం వైద్యాధికారులు డాక్టర్ రుబీనా,డాక్టర్ రహ్మాన్ ఆధ్వర్యంలో సిపిఆర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఉపాధ్యాయులు, విద్యార్థులకు సిపిఆర్ పద్ధతిని ప్రత్యక్ష ప్రదర్శనతో వివరించారు. డాక్టర్ రుబీనా మాట్లాడుతూ .. గుండెపోటు లేదా అకస్మాత్తుగా శ్వాస ఆగిపోయిన సంద ర్భాల్లో సిపిఆర్ ప్రథమ చికిత్స ప్రాణరక్షణలో కీలక పాత్ర పోషిస్తుంది.ప్రతి ఒక్కరూ ఈ పద్ధతి నేర్చుకోవడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడగలరు.అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆఫ్రిన్,సూపర్ వైజర్ మెహన్,ఆశ కార్యకర్తలు ఏఎన్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అండర్ మేనేజర్ గా పదవి బాధ్యతలు స్వీకరణ



**భూపాలపల్లి అక్టోబర్ 15 (జనంసాక్షి):** భూపాలపల్లి ఏరియా సింగరేణి ఇటీవల జరిగిన అండర్ మేనేజర్ (ఇంటర్నల్) పరీక్షలలో ఉత్తమ ర్యాంకులు సాధించి, భూపాలపల్లి ఏరియా ఉద్యోగులకు ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి తన ఛాంబర్ లో ఉద్యోగులకు వారికి కేటాయించిన గనులకు పోస్టింగ్ ఉత్తర్వులు అంధచేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో శ్రమకోర్చి అండర్ మేనేజ ర్ గా సెలెక్ట్ అయిన మీరు సంస్థ యొక్క ఉత్పత్తి, ఉత్పాదకత పెంచడానికి కృషి చేయాలని వారు కోరారు. వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, అధికారులు పాల్గొన్నారు.

## సరస్వతి శిశుమందిర్ లో సువర్ణ ప్రాసన



**బెల్లంపల్లి, అక్టోబర్ 15, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో బుధవారం సువర్ణ ప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ధన్వంతరి యజ్ఞం నిర్వహించి, సువర్ణప్రాస ఆయుర్వేద డ్రాప్స్ విద్యార్థులకు వేశారు. ఈ డ్రాప్స్ పుష్యమి నక్షత్రం రోజున వేస్తారని, ఇది పిల్లల్లోని జ్ఞాపక శక్తిని పెంచి, ఇమ్యూనిటీని పెంచుతుందన్నారు. ఈ డ్రాప్స్ 105 మంది విద్యార్థులు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కార్యదర్శి సూరం లక్ష్మీనారాయణ, మంచిర్యాల విభాగ్ అకాడమిక్ ఇంచార్జ్ పూదరి సత్యనారాయణ, మాతృభారతి సభ్యులు శ్రీమతి పల్లెర్ల సింధు, పూర్వ విద్యార్థులు, పోషకులు, విద్యార్థులు, ఆచార్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన వచ్చిందని, ఈ డ్రాప్స్ ప్రతినెల పుష్యమి నక్షత్రం రోజున శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల బెల్లంపల్లిలో వేస్తామని, పట్టణంలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని తమ చిన్నారులకు ఈ డ్రాప్స్ వేయించాలని పాఠశాల ప్రధానాచార్యులు భాగ్యలక్ష్మి తెలిపారు.

## డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు

- ప్రతి విద్యార్థి డ్రగ్స్ కు దూరం ఉండాలి
- సిఐ దారం సురేష్



**ములుగు/వెంకటాపూర్,అక్టోబర్ 15 (జనంసాక్షి):** బుధవారం రోజున వెంకటాపూర్ మండల కేంద్రం లోని మైనారిటీ జూనియర్ కాలేజీ లో ఆంటీ నారకోటిక్ డ్రగ్స్ పైన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.సిఐ దారం సురేష్ మాట్లాడుతూ విద్యార్థులందరూ మాదకద్రవ్యాల,మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి అని చెప్పడం జరిగింది.మన జీవతాలను నాశనం చేసే వాటి జోలికి మనం వెళ్ళదు అని తెలిపారు.ప్రతి విద్యార్థి డ్రగ్స్ వంటి విష పదార్థాల గురించి అవగాహన ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమ లో ములుగు సిఐ దారం సురేష్, వెంకటాపూర్ ఎస్ఐ చల్ల రాజు,వెంకటాపూర్ పిహెచ్సి డా. శ్రీకాంత్, కోఆర్డినేటర్ శ్రీనివాస్ మరియు కాలేజీ స్టాఫ్ పాల్గొనడం జరిగింది.

## పోషణ మాసంలో జరుగుతున్న కార్యక్రమాలపై అవగాహన

### ములుగు ప్రాజెక్ట్ సిడిపిఓ కె.శిరీష



**ములుగు ప్రతినిధి, అక్టోబర్ 15(జనంసాక్షి):** పోషణ మాసం సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ములుగు పరిధిలో ని జంగాలపల్లి సెక్టార్ లోని రాంనగర్ తండా అంగన్వాడీ కేంద్రం లో మరియు వెంకటాపూర్ సెక్టార్ లోని పోర్కపల్లి అంగన్వాడీ సెంటర్లో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ములుగు ప్రాజెక్టు సీడీపీఓ కె శిరీష హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోషణ మాసంలో జరుగుతున్న వివిధ కార్యక్రమాల గురుంచి అవగాహన కల్పిచడం జరిగింది మరియు గర్భిణీలు, బాలింతలు, కిషోర బాలికలు, చిన్న పిల్లలు ప్రోటీన్స్, విటమిన్ల లతో కూడిన సమతుల ఆహారం తీసుకోవాలన్నారు. కిషోర బాలికలకు రక్తహీనత పై అవగాహన కల్పించి ఐరన్ అధికంగా ఉండే ఆహార పదార్థాలను సమృద్ధిగా తీసుకోవాలని తెలిపారు. స్త్రీల రుతుక్రమ పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. మరియు సరైన పోషక ఆహారము తీసుకోవడం మరియు స్థానికంగా లభించే ఆకుకూరలు పండ్లు కూరగాయలు చిరుధాన్యాలు చిరుధాన్యాలతో చేసినటువంటి రాగి జావా మిల్లెట్స్ మిల్లెట్స్ తో చేసినటువంటి ఆహారము తీసుకోవాలన్నారు. రుతుక్రమ సమయంలో తగినంత విశ్రాంతి మరియు పోషకాహారము తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో సూపెర్వైసర్లు టి అనంతలక్ష్మి, జి రమాదేవి, కళావతి, పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ వెంకట్ రాజు, అంగన్వాడీ టీచర్లు, గర్భిణీ, బాలింతలు, కిశోర బాలికలు, పిల్లలు పాల్గొన్నారు.

## తాటికొండలో ఘనంగా పోషణ మాస మహోత్సవాలు



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 15 (జనంసాక్షి) :** మండలంలోని తాటికొండ గ్రామంలో 1, 2, 3, 4 వ అంగన్వాడి సెంటర్ల ఆధ్వర్యంలో బుధవారం పోషణ మాస మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. అంగ న్వాడి సెంటర్ల ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాల్లో భాగంగా ఆరోగ్యకరమైన వంటకాలపై సమావేశం నిర్వ హించి, పౌష్టికా అనుబంధ ఆహారాల వంటకాల పోటీ లు నిర్వహించారు. అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీ లు పాలిచ్చే తల్లులతో, శిశువులు,చిన్న పిల్లల పోషణ పై సలహా సమావేశాలు నిర్వహించారు. చిరు ధాన్యాల పై, పౌష్టికాహార పదార్థాల వినియోగంపై అవగాహన కల్పించడం జరిగింది.ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో కిశోర బాలికల కోసం రక్తపరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు మాట్లాడుతూ పౌష్టికాహారంతోనే గర్భిణీలు, బాలింత లు, చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని సమతుల ఆహారంతో సంపూర్ణ ఆరోగ్య సమసమాజం రూపుదిద్దుకుంటుంద ని అన్నారు. ఈ నెల16వ తేదీ వరకు జరగనున్న పోష ణ మహోత్సవాల్లో ప్రతి ఇంటిని సందర్శించి పోషణ లోపం ఉన్న గర్భిణీలను, తల్లులను,చిన్నారులను గుర్తించి ఆరోగ్య వంతులుగా చేయడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. పిల్లల ఆరోగ్య పరిర క్షణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పోషణ మాస ఉత్సవాల సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశంలో అంగన్వాడి టీచర్లు పద్మ, సులోచన, అరుణాదేవి, గర్భిణీలు, బాలింతలు,చిన్నారులు తది తరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 15, (జనంసాక్షి):** జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో జిల్లాలోని పశువులకు టీకాలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శంకర్, ఇతర అధికారులతో కలిసి గాలికుంటు వ్యాధి నివారణ టీకాల సంబంధిత గోడ ప్రతులు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ... ఈ నెల 15వ తేదీ నుండి నవంబర్ 14వ తేదీ వరకు ప్రతి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు అందించడం జరుగుతుందని, 4 నెలలు దాటిన ప్రతి పశువుకు ఈ టీకాలు అందించాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పశు సంరక్షణలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, 2 లక్షల 42 వేల పశువులకు టీకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందు కొరకు జిల్లాలో 35 బృందాల ద్వారా 94 మంది పశుసంవర్ధక శాఖ ఉద్యోగులు టీకాలను అందిస్తారని తెలిపారు. వ్యాధి కారణంగా పశువులలో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గుతుందని, పునరుత్పత్తి, పని సామర్థ్యం తగ్గడంతో పాడి రైతులకు నష్టం జరుగుతుందని, దీనిని నివారించేందుకు ప్రతి పశువుకు టీకాలు అందించాలని తెలిపారు. టీకాలు వేసిన ప్రతి పశువుకు గుర్తింపు చెవిపోగు వేసి వివరాలను భారత్ పశుధాన్ యాప్ లో నమోదు చేయాలని తెలిపారు. గ్రామ పెద్దలు, రైతులు తమ పశువులకు టీకాలు వేయించి వాటి సంరక్షణకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేట ఎంపీడీవో నల్ల శ్రీవాణి బదిలీ

### నూతన ఎంపీడీవోగా సిరికొండ వెంకట శివానంద్




**చెన్నారావుపేట, అక్టోబర్ 14 (జనంసాక్షి):** చెన్నారావుపేట ఎంపీడీవో నల్ల శ్రీవాణి బదిలీ అయ్యారు. చెన్నారావుపేట ఎంపీడీవోగా ఇటీవల గ్రూప్ 1 లో ఎంపీడీవోగా ఎంపికైన సిరి కొండ వెంకట శివానంద్ ను చెన్నారావుపేట ఎంపీడీవోగా నియమించారు. రెండు వారాల శిక్షణ అనంతరం ఈయన ఎంపీడీవోగా విధుల్లో చేరన్నారు. ఇక్కడ ఎంపీడీవో గా పని చేసిన నల్ల శ్రీవాణి వరంగల్ జిల్లా డిఆర్డిఓ కార్యాలయంలో ఏపీడీవోగా బదిలీ పై వెళ్లారు.

## డాక్టర్ రవికుమార్ కు సన్మానం



**నిర్మల్ బ్యూరో, అక్టోబర్15 ,(జనంసాక్షి):** ఇటీవల పదోన్నతి మీద నిర్మల్ జనరల్ ఆసుపత్రికి ఆర్ఎంఓ గా వచ్చిన డాక్టర్ చింతపండు రవికుమార్ ను బుధవారం జిల్లా ఫిజీషియన్ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దామెర రాములు, జిల్లా ఫిజీషియన్ల సంఘం అధ్యక్షుడు డాక్టర్ ముఖేష్, కార్యదర్శి డాక్టర్ రవికుమార్, కోశాధికారి డాక్టర్ రనీత్ కుమార్ లు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం తూకంలో ప్రతినెలా తేడా



తూకం వేసి సక్రమంగా పంపిణీ చేయకపోతే అందరు డీలర్లతో కలిసి నిరసన కార్యక్రమాన్ని చేపడతానని తెలిపారు.

**గన్నీసంచుల తూకం కింద వచ్చిన బియ్యం ఏమైనట్లు ?**

గన్ని సంచుల కింద ఎస్ డబ్ల్యూసి గోదాం నుండి ఎంఎల్ఎస్ పాయింట్ గోదాంకు వస్తున్న బియ్యం ఏమవుతున్నాయని డీలర్లు ప్రశ్నిస్తున్నారు . ప్రతినెల ఎస్ డబ్ల్యూసి గోదాం నుండి ఎంఎల్ఎస్ పాయింట్ గోదాం కు 15 వేల క్వింటాల బియ్యం వస్తుంటాయని, 30 వేల బస్తాల చొప్పున వచ్చినప్పటికీ గన్నీసంచి తూకం కింద ప్రతి బస్తాకు 600 గ్రాముల బియ్యం అదనంగా వస్తున్నయి . 15 వేల క్వింటాలకు దాదాపు 200 క్వింటల బియ్యం అవుతాయని అవి ఎటు వెళ్తున్నాయని డీలర్లు ప్రశ్నిస్తున్నారు. డీలర్లకు గన్ని సంచుల తూకం కింద ఇవ్వాల్సిన బియ్యం ఇవ్వడం లేదని వారు ఆరోపిస్తున్నారు. అవి అటు ఉంచితే ఉన్న బియ్యం కూడా తూకం వేసి ఇవ్వడం లేదని రేషన్ షాపులకు పంపిస్తున్న కోటా బియ్యం బస్తాలు 50 కిలోలు ఉండాల్సింది పోయి కొన్ని బస్తాలలో 40 నుండి 45 కిలోలే వస్తున్నాయని మాకు తక్కువ ఇచ్చే బియ్యం అలాగే గన్ని సంచుల తూకం కింద వచ్చే బియ్యం సుమారు మూడు నుండి నాలుగు వందల కింటాళ్ల బియ్యం ఎక్కడికి వెళ్తున్నాయని ప్రశ్నిస్తున్నారు. ఆ బియ్యం ఎక్కడికి వెళ్తున్నాయో ఇప్పటికైనా అధికారులు పూర్తిస్థాయి ఎంక్వయిరీ చేయాలని డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . సివిల్ సప్లై అధికారులు పూర్తిస్థాయి విచారణ చేసి డీలర్లకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

**సెప్టెంబర్ 13న గోదాం ఇంచార్జి కి మెమో**

తూకం వేయకుండా రేషన్ డీలర్లకు బియ్యం పంపిణీ చేస్తున్నారని జనంసాక్షి కథనానికి స్పందించిన సివిల్‌సప్లై అధికారులు ఎంక్వయిరీ లో భాగంగా గోదాం తనిఖీలు చేసి గోదాం ఇన్‌ఛార్జికు మెమో ఇచ్చినట్లు సమాచారం. మెమో ఇచ్చినప్పటికీ గోదాం ఇంఛార్జ్ తీరు మారడం లేదని తెలుస్తుంది. గోదాం ఇంఛార్జ్ ఇలానే బియ్యం తక్కువ పంపిస్తే వచ్చే నెల డీలర్లు ఆందోళన కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. సివిల్ సప్లై అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేసి డీలర్లకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## రేషన్ షాపులను తనిఖీలు చేసిన టాస్క్ ఫోర్స్

- ఒక రేషన్ షాప్ లో 27.35 క్వింటాళ్ల బియ్యం లోటు
- రేషన్ షాప్‌పై 6ఏ కేసు నమోదు

మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 15 (జనంసాక్షి) : మంచిర్యాల జిల్లా కేంద్రంలో టాస్క్ ఫోర్స్ అధికారులు ఆకస్మికంగా రేషన్ షాపులపై తనిఖీలు నిర్వహించారు . మంచిర్యాల పట్టణంలోని గర్మిల్ల ప్రాంతంలో రెండు షాపులలో, అలాగే ఓవర్ బ్రిడ్జి సమీపంలోని రేషన్ షాపులో టాస్క్ ఫోర్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు .ఓవర్ బ్రిడ్జి సమీపంలోని రేషన్ షాపులో రికార్డుల కన్నా 27.35 క్వింటాళ్ల బియ్యం లోటు వచ్చినట్లు టాస్క్ ఫోర్స్ ఓ ఎస్ డి శ్రీధర్ రెడ్డి తెలిపారు . మంచిర్యాల పట్టణంలో 3 షాపులు , నస్పూర్ లో ఒక రేషన్ షాప్ తనిఖీలు చేయగా మంచిర్యాల పట్టణంలోని ఓవర్ బ్రిడ్జి సమీపంలో రేషన్ షాప్ నెంబర్ 25 లో రికార్డుల ప్రకారం ఉండవలసిన బియ్యం కన్నా 27.35 క్వింటాళ్ల బియ్యం లోటు ఏర్పడినట్లు తనిఖీల్లో వెల్లడైందని ఓ ఎస్ డి పేర్కొన్నారు . జిల్లా సివిల్ సప్లై అధికారులు సంబంధిత రేషన్ షాప్ పై 6ఏ కేసు నమోదు చేశారు.

## బాధిత కుటుంబానికి అండగా చేగువేరా యూత్

కొత్తగూడ అక్టోబర్ 15 (జనంసాక్షి) : మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని ఎంచగూడ గ్రామానికి చెందిన ఇటికాల సతీష్ స్వాతి దంపతుల కుమారుడు రితిక్ బావిలో పడి మృతి చెందగా ఆ నిరుపేద కుటుంబానికి చేగువేరా యూత్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యాన్ని చేగువేరా యూత్ సభ్యులు శ్రీకాంత్ నరేష్ రంజిత్ హరీష్ సిద్ధూ అందజేయడం జరిగింది. గ్రామస్తులు సైతం 31వేల రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన సిపి సన్‌ప్రీత్ సింగ్ కమిషనర్, కలెక్టర్

వరంగల్ ఈస్ట్ అక్టోబర్ 15 (జనంసాక్షి) : నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి మాతృమూర్తి కీర్తిశేషులు కాంతమ్మ ఇటీవల మరణించిన నేపథ్యం లో హన్మకొండలోని పిజిఆర్ గార్డెన్స్‌లో బుధవారం నిర్వహించిన మాతృయజ్ఞం కార్యక్రమం లో పాల్గొని ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి.....అంతకుముందు హన్మకొండ లోగల ఆర్ట్స్ సైన్స్ కళాశాల మైదానం లోగల హెలిప్యాడ్ వద్ద కు చేరుకున్న ముఖ్యమంత్రి కి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, వరంగల్ కలెక్టర్ సత్య శారద ముఖ్యమంత్రి కి పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు.



## వైద్య కళాశాల నిర్మాణ పనులు వేగవంతం చేయండి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



నిర్మల్ రూరల్,అక్టోబర్ 15 (జనం సాక్షి) : జిల్లా కేంద్రంలోని వైద్య కళాశాలలో ఆర్అండ్‌బీ పరిధిలో జరుగుతున్న అన్ని నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబరులో ఆర్అండ్‌బీ విభాగాధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.వైద్య కళాశాల,నర్సింగ్ కళాశాలలో జరుగుతున్న నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి,ప్రతి విభాగానికి సంబంధించిన వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,విద్యార్థులు త్వరగా వైద్య విద్యను ప్రారంభించేందుకు అవసరమైన అన్ని వసతులు సిద్ధంగా ఉండాలని,పనులన్నీ నాణ్యవంతంగా నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. ప్రస్తుతం 270 మంది విద్యార్థులకు వసతి కల్పించగల 154 గదుల బాలుర వసతి గృహం, అలాగే 362 మంది బాలికలకు వసతి కల్పించగల 200 గదుల బాలికల వసతి గృహం నిర్మాణంలో ఉన్నాయని అధికారులు వివరించారు. అదేవిధంగా గెస్ట్ హౌస్, ప్రిన్సిపల్, సూపరింటెండెంట్‌ల వసతి గృహాలు,ఇతర విభాగాల నిర్మాణాలు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. నిర్మాణ పనుల నాణ్యతను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ ఉండాలని, అవసరమైన సదుపాయాలను సమయానికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్అండ్‌బీ ఇంచార్జి ఈఈ నర్సయ్య, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ పోస్ట్ ఆఫీస్ పాస్‌పోర్ట్ సేవ కేంద్రంతో సంతృప్తి




మహబూబాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 15 (జనం సాక్షి): మహబూబాబాద్ పోస్ట్ ఆఫీస్ పాస్‌పోర్ట్ సేవా కేంద్రాన్ని శనివారం సందర్శించిన మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు ఆచార్య అజ్మీరా సీతారాం నాయక్ తన పాస్‌పోర్ట్ రేన్యువల్ కు వెళ్లారు. ఈ సందర్భంగా పాస్ పోర్ట్ సేవకేంద్రంలోని సౌకర్యాలను పరిశీలించి సిబ్బందిని అభినందించారు. ఆయన ఈ సందర్భంగా సీతారాం నాయక్ మాట్లాడుతూ ఈ పోస్ట్ ఆఫీస్ పాస్‌పోర్ట్ సేవా కేంద్రం 2019లో తమ కృషి ఫలితంగా మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రంలో స్థాపించబడిందని అప్పటి నుంచి వేలాది మందికి ఇంటి దగ్గరనే పాస్‌పోర్ట్ సేవలు అందిస్తున్నందుకు నాకు ఎంతో ఆనందంగా ఉందని వారు తెలిపారు. ఇప్పటి వరకు ఈ పోస్ట్ ఆఫీస్ పాస్ పోర్ట్ కేంద్రం ద్వారా మహబూబాబాద్ పార్లమెంట్ పరిధితోపాటు సమీప జిల్లాల నుంచి మొత్తం 35,963 మంది పాస్‌పోర్టులు పొందారని వారు తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం లేకుండా సులభంగా పాస్‌పోర్ట్ లభిస్తున్నదని వారు పేర్కొన్నారు. ప్రజలకు సమయపాలనతో పాటు పారదర్శకతను తీసుకొచ్చిన ప్రజావసర సేవలలో ఒక ముఖ్యమైన అడుగు," అని అన్నారు. ఈ సందర్భంగా పోస్టల్ శాఖ అధికారులు మాజీ ఎంపీకి స్వాగతం పలికారు. పాస్‌పోర్ట్ సేవల విస్తరణపై కూడా చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో శ్యాంసుందర్ శర్మ ఇందు భారతి బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్షవర వృత్తి చేసుకునే వ్యక్తి ఇంటికి అతిథిగా వెళ్లిన కలెక్టర్



ఆదిలాబాద్ ప్రతినిధి. (జనంసాక్షి): క్షవర వృత్తి చేసుకునే ఓ వ్యక్తి ఇంట్లో జరిగిన శుభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అతిథిగా వెళ్లి అందరిని ఆశ్చర్యానికి గురి చేశారు. అతనో సాధారణ వ్యక్తి జిల్లా కేంద్రంలో క్షవర వృత్తి చేస్కుంటూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. పేరు లింగంపల్లి నర్సింలు బుధవారం నర్సింలు దంపతుల చిన్నకుమారుని నామకరణం కార్యక్రమం ఉండడంతో ఈ కార్యక్రమానికి తమరు మా ఇంటికి వచ్చి తన కుమారున్ని ఆశీర్వదించాలని జిల్లా కలెక్టర్ ను ఆహ్వానించాడు. ఈమేరకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా బుధవారం బుక్తాపూర్ లో ఉన్న నర్సింలు స్వయంగా వెళ్లి కార్యక్రమంలో పాల్గొని ఆ చిన్నారిని ఆశీర్వదించి దంపతులతో కలిసి భోజనం చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు.

## పర్యవేక్షణ బృందాల ఏర్పాటు విరమించుకోవాలి

**డిటిఎఫ్ డిమాండ్**

నెక్కొండ (జనంసాక్షి) : నెక్కొండ మండల కేంద్రంలోని పాఠశాలల పర్యవేక్షణ కోసం ఉపాధ్యాయులతో బృందాలను ఏర్పాటు చేసే నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డిటిఎఫ్) నెక్కొండ మండల శాఖ డిమాండ్ చేసింది. రాష్ట్ర కౌన్సిలర్ బానోత్ జాన్ నాయక్ , మండల అధ్యక్షులు భూక్యా బాలాజీ, ప్రధాన కార్యదర్శి కుమారస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. సర్వీస్ నిబంధనలను రూపొందించి ఎంఈఓ, డిప్యూటీ ఈఓ, జిల్లా విద్యాశాఖాధికారి పోస్టులను భర్తీ చేయకుండా ఉపాధ్యాయులతో పర్యవేక్షణ బృందాలను ఏర్పాటు చేయడం తగదని పేర్కొన్నారు. ఇప్పటికే శిక్షణలు, రిపోర్టులు, ఇతర కార్యక్రమాల కారణంగా పాఠశాలల్లో బోధన సాఫీగా జరగడం లేదని, వందలాది మంది ఉపాధ్యాయులు డిప్యుటేషన్లలో ఉన్నారని పేర్కొన్నారు. ప్రస్తుత నిర్ణయంతో విద్యా వ్యవస్థ మరింత కుంచించుకుపోయే ప్రమాదం ఉందని హెచ్చరిస్తూ, ఉపాధ్యాయులను తరగతుల బోధనలో నిమగ్నమయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిటిఎఫ్ నాయకులు కోరారు. ఈ బృందాలతో కూడా పైరవీకారులకి, అధికారులకి అనుకూలంగా ఉండే ఉపాధ్యాయులకు అవకాశాలు ఇచ్చే పరిస్థితులు కూడా ఉన్నాయన్నారు. ఈ ప్రయత్నన్ని వెంటనే విరమించుకోవాలి వారు డిమాండ్ చేశారు.

## కళాకారులతో వాల్ పోస్టర్ ఆవిష్కరించిన డిపిఆర్ఓ



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): భూపాలపల్లి డిపిఆర్వో కార్యాలయంలో బుధవారం కళాకారులతో కలిసి డిపిఆర్ఓ శ్రీనివాస్ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుడుగా విధులు నిర్వహిస్తున్న వాగ్గేయ కారుడు మైస ఎర్రన్న ఈ నెల 26న ఆదివారం హన్మకొండలోని కాళోజి కళాక్షేత్రంలో 40 మందిపైగా రచయితలకు సంబంధించిన 150 గేయాలను సాహిత్యం చూడకుండా ఏకధాటిగా వేదికపై ఆలపించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిపిఆర్ఓ శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రజలకు పరిచయం చేసే విశిష్ట కార్యక్రమంగా ఇది నిలుస్తుందని తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఈ సంగీత కార్యక్రమాన్ని వీక్షించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాకారులు స్వప్, రవి, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలు పౌష్టికాహారం స్వీకరించాలి

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

**ఆత్మకూరు, అక్టోబర్ 15 (జనం సాక్షి):** బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జిఎస్ఆర్ గార్డెన్ లో నిర్వహించిన పరకాల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు, గర్భిణీలు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణలో పోషకాహారం ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి కుటుంబం ఆరోగ్యవంతంగా ఉండేందుకు సమాజంలో పోషణపై అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని చెప్పారు. ఐసిడిఎస్ లబ్ధిదారులైన గర్భిణీ స్త్రీల పోషణ స్థితిని మెరుగుపరిచినట్లయితే మన భావితరాల పిల్లలు ఆరోగ్యంగా జన్మనివ్వడం జరుగుతుంది అన్నారు. భావితరాలు పోషణ లోపం లేకుండా ఆరోగ్యవంతమైన తెలంగాణ ఏర్పడుతుందన్నారు. ఒక కుటుంబం, గ్రామం ఆరోగ్యంగా ముందుకు వెళ్లాలంటే కుటుంబంలో మహిళల పాత్ర ప్రత్యేకమని అన్నారు. పోషణ మాసంలో భాగంగా ఏర్పాటుచేసిన కమ్యూనిటీ బేస్డ్ ఈవెంట్స్, గర్భిణీలకు సామూహిక సీమంతాలు, ఆరు నెలలు పూర్తయిన పిల్లలకు అన్నప్రాసనలు, అంగన్వాడి పూర్వ ప్రాథమిక విద్యకి నమోదైన పిల్లలకు అక్షరాభ్యాసంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జె. జయంతి, తాహసిల్దార్ జగన్ మోహన్ రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ స్పందన, ఆత్మకూర్ మార్కెట్ చైర్మన్ బీరం సునంద-సుధాకర్ రెడ్డి, ఆత్మకూరు మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, ఆత్మకూరు మాజీ పి ఏ సీ ఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ ఉమా, సునీత, పద్మావతి, పుణ్యవతి, నజీమా పర్వీన్, శ్రీదేవి రోజా రాణి, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ బిక్షపతి అంగన్వాడీ టీచర్లు లబ్ధిదారులు పాల్గొన్నారు.



# రైతులకు యంత్రాల కేటాయింపు సబ్సిడీపై దరఖాస్తు చేసుకోండి

**మండల వ్యవసాయా అధికారి ఏవో పద్మ..**



**భీమదేవరపల్లి, అక్టోబర్ 15 (జనం సాక్షి) :** యాంత్రీకరణ పథకం కింద 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను భీమదేవరపల్లి మండలానికి వివిధ వ్యవసాయ యంత్రాలను ప్రభుత్వం కేటాయించినట్లు మండల వ్యవసాయాధికారి ఏవో పద్మ తెలిపారు. రైతుల శ్రమను తగ్గించి దిగుబడులు పెంచేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు ఆమె వివరించారు. రోటవేటర్లు, చేతి పంపులు, తైవాన్ పంపులు, కల్టివేటర్లు సీడ్ కం ఫెర్టిలైజర్ డ్రిల్ పవర్ విడరు, బ్రష్ కట్టర్లు, పవర్ టిల్లర్లు, గడ్డి కట్టలు చుట్టే యంత్రాలు తదితర పరికరాలు సబ్సిడీతో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని తమ పాస్ బుక్ ఆధార్ కార్డు, అప్లికేషన్ ఫారమ్‌లను సమీప వ్యవసాయ అధికారికి అందజేయాలని ఏవో పద్మ సూచించారు.

# గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే పై అవగాహన

**చెన్నారావుపేట, అక్టోబర్ 15(జనం సాక్షి):** గ్లోబల్ హ్యాండ్‌వాషింగ్ డే సందర్భంగా బోజేరువు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎర్ర రవీందర్ అధ్యక్షతన విద్యార్థులకు అవగాహన కల్పించారు. మంగళవారం సైన్స్ టీచర్ పరమేశ్వర్ చేతులను శుభ్రం చేసుకునే విధానాన్ని వివరించారు. ఇది కేవలం ఒక రోజు కార్యక్రమం కాదని మన జీవితాన్ని మార్చే ముఖ్యమైన అలవాటు అని

మన కంటికి కనపడని క్రిములు మన చేతుల పై నిరంతరం ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరూ చేతులను పరిశుభ్రంగా కడుక్కొని ఆరోగ్యవంతంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, రాజు, శ్వేతాశ్రీ, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# విజ్ఞానాన్ని పెంపొందించేందుకు గ్రంథాలయాలు దోహదం

**పాఠకులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం**

**గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు**

**రూ.40 వేల విలువైన పుస్తకాలు అందించిన దంపతులకు సన్మానం**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** విజ్ఞానాన్ని పెంపొందించేందుకు గ్రంథాలయాలు ఎంతగానో దోహదపడతాయని గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని గ్రంథాలయానికి కమలాపూర్ కు చెందిన గుండు రాధ, రామలక్ష్మణ్ దంపతుల జ్ఞాపకార్థం వారి కూతురు, అల్లుడు కాల్వ సాయిపూజిత, నరహరిలు రూ. 40 వేల విలువగల వివిధ రకాల పుస్తకాలను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా రూ. 40వేల విలువగల పుస్తకాలను గ్రంథాలయానికి అందించినందుకు గాను చైర్మన్ రాజబాబు వారికి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ రాజబాబు మాట్లాడుతూ గ్రంథాలయానికి పుస్తకాలను అందించడం అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో గ్రంథాలయంలో పాఠకులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. ఈ అవకాశాన్ని పాఠకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా పాఠకులకు ఎంతో విజ్ఞానాన్ని అందించే వివిధ రకాల పుస్తకాలను గ్రంథాలయానికి అందించేందుకు దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి గాదర్ల అశోక్, టిపిసిసి సభ్యులు చల్లూరి మధు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెరుమాండ్ల తిరుపతి, బాలగోని రమేష్, నాయకులు, కార్యకర్తలు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కపాస్ కిసాన్ యాప్ లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

**నెక్కొండ మార్కెట్ కార్యదర్శి**



నెక్కొండ (జనంసాక్షి) : నెక్కొండ మండల కేంద్రంలోని పత్తి రైతు సోదరులకు విజ్ఞప్తి. 2025 26 సంవత్సరంనకు గాను పత్తి కీ ప్రభుత్వ కనీస మద్దతు ధర 8110 గా నిర్ణయించనైనది. రైతు సోదరులు తమ పత్తి సరుకును సీసీఐ వారికి అమ్ముటకు గాను జిన్నింగ్ మిల్లుకు తీసుకు వచ్చే ముందే వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా పత్తి పంట వేసినట్లు నమోదు తప్పని సరిగా చేసుకోవలెను. తర్వాత సీసీఐ వారి కపాస్ కిసాన్ యాప్ నందు రిజిస్ట్రేషన్ చేసుకొని అమ్మడాలిసినప్పుడు స్లాట్ బుక్ చేసుకొని రాగలరు. స్లాట్ బుక్ చేసుకొని వచ్చిన వారి పత్తిని మాత్రమే సీసీఐ వారు కొనుగోలు చేయుదురు. అలాగే పత్తిని బాగా అరబెట్టి చెత్త చెదారం లేకుండా శుభ్రం చేసుకుని తీసుకురాగలరు. ఇలా తీసుకువొచ్చిన పత్తి కీ సరైన ప్రభుత్వ మద్దతు ధర లభిస్తుంది. పత్తి తేమ శాతం 8 నుండి 12 లోపు ఉండవలెను. 8 శాతం కన్నా ఎక్కువగా ఉంటే ఒక్కో శాతం పెరిగే కొద్దీ క్వింటాలుకు 81 రూపాయలు తగ్గును. 12 శాతం కన్నా ఎక్కువగా ఉన్న పత్తిని సీసీఐ వారు కొనుగోలు చెయ్యరు. తదుపరి జిన్నింగ్ మిల్లుకు వొచ్చేటపుడు రైతు వెంట ఆధార్ కార్డ్ జీరాక్స్ , పట్టాదారు పాస్ బుక్ జీరాక్స్ మరియు ఆధార్ కార్డుకు లింక్ అయిన సెల్ నంబర్ ఫోన్ వెంట తెచ్చుకోగలరు. ఆధారుతో అనుసందానం అయిన బ్యాంకు నందు మాత్రమే మీ యొక్క పత్తి అమ్మిన డబ్బులు జమచేయబడును. రైతుల సావుకార్యార్థం పత్తి కొనుగోలు సంబంధిత సేవలకై ఫోన్ నెంబర్ 18005995779 మరియు వాట్సప్ చాట్ సేవలకై 8897281111 లను వినియోగించుకోగలరు. వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కార్యదర్శి తెలిపారు.

# పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలి

**ఉపాధ్యాయ శిక్షణలను నిలిపివేయాలి**

**టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి**



**భీమదేవరపల్లి:అక్టోబర్ 15 (జనం సాక్షి) :** ప్రభుత్వం ఉద్యోగుల పట్ల చూపుతున్న నిర్లక్ష్య ధోరణి ఆందోళనకరమని వెంటనే పి.ఆర్.సి.(పే రివిజన్ కమిషన్) ప్రకటించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టి.పి.టి.ఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి డిమాండ్ చేశారు. భీమదేవరపల్లి మండలంలోని కొత్తపల్లి, ముల్కనూర్, ముత్తారం, కొత్తకొండ, గట్లనర్సింగాపూర్, మల్లారం, ముస్తాఫాపూర్ పాఠశాలల్లో టి.పి.టి.ఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరైన నన్నెబోయిన తిరుపతి మాట్లాడుతూ గత పి.ఆర్.సి కాలం ముగిసి రెండేళ్లు గడిచినా ప్రభుత్వం కొత్త పి.ఆర్.సి ప్రకటించకపోవడం విచారకరమని అన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను (మహంగాయి భత్యాలను) వెంటనే విడుదల చేయాలని అలాగే ప్రతినెల 700 కోట్ల రూపాయలను విడుదల చేసి ఉద్యోగుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. విద్యాశాఖ, ఎన్‌జీఓల పేరుతో ఉపాధ్యాయులకు తరచుగా ఇస్తున్న వివిధ రకాల శిక్షణలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

# వారం రోజుల్లో చేపపిల్లల పంపిణీ

**ములుగు జిల్లా మత్స్యశాఖ అధికారి టి.సాల్మన్ రాజు**




**ములుగు,అక్టోబర్15(జనం సాక్షి):** రాష్ట్ర వ్యాప్తముగా వారం రోజులలో చేపపిల్లల పంపిణికి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది. దీనిలో భాగంగా ములుగు జిల్లా మత్స్యశాఖ అధికారులు సన్నాహాలు మొదలు పెట్టారు. ఎక్కడ అక్రమాలు జరగకుండా జాగ్రతలు తీసుకోవాలని రాష్ట్ర ఉన్నతాధికారులు ఆదేశించారు.

ములుగు జిల్లాలో సెప్టెంబర్ 12న చేపపిల్లల టెండర్ల ప్రక్రియ పూర్తి అయినది. ప్రభుత్వం తేది ప్రకటించగానే టెండర్ దారులు చేపపిల్లలు సరఫరా చేయనున్నారు. వారం రోజులలో చెరువులు, రిజర్వాయర్లలోకి చేపపిల్లలు వదులుతాము. ఎలాంటి అక్రమాలకు తావివ్వకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటాము అని ములుగు జిల్లా మత్స్యశాఖ అధికారి టి. సాల్మన్ రాజు తెలిపినారు.

# విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు**



**వరంగల్ ఎంజీఎం, అక్టోబర్ 15(జనంసాక్షి):** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం వరంగల్ సమావేశం మందిరం లో డాక్టర్ బి సాంబశివరావు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ అధ్యక్షతన వైద్యాధికారులు పల్లెదవఖానా వైద్యధికారుల తో, సూపర్వైజర్లతో సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ జిల్లాలో అసంక్రమిత వ్యాధుల నిర్ధారణ ,చికిత్సలు అందించే కార్యక్రమ వివరాలను పోర్టల్ లో అప్డేట్ చేయలేకపోయినందుకు సిబ్బంది పైన అసహనము వ్యక్తం చేసినారు. ఎవరైనా నిర్లక్ష్యం చేసినట్లయితే వారిని పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో సామ్ ,మామ్ పిల్లలను గుర్తించి వారికి తగిన చికిత్సలు అందించాలని అందుబాటులో లేని వైద్యాన్ని గుర్తించి వారిని ఉన్నతమైన ప్రభుత్వ దవఖనాలకు పంపాలని సూచించారు. ఎవరు కూడా విధులను నిర్లక్ష్యం చేసినట్లయితే వారి పైన సిసిఏ రూల్స్ ప్రకారం చర్యలు ఉంటాయని తెలిపినారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రకాష్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రవీందర్ , డాక్టర్ ఆచార్య, వైద్యాధికారులు, పల్లెదావఖనా డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా రైతులకు వ్యవసాయాంత్రీకరణ పథకం

**వ్యవసాయఅధికారి బి శ్రీజ**



**మల్హార్, అక్టోబర్ 15(జనం సాక్షి) :** మండలంలో భూమి, పట్టా పాస్ బుక్ ఉన్నా మహిళా రైతులకు వ్యవసాయయాంత్రికరణ పథకం ద్వారా యాభై శాతం రాయితీ తో మొత్తం 131 రకాల పనిముట్లు కేటాయించడం జరిగింది అని మండల వ్యవసాయ అధికారిని శ్రీజ ఒక ప్రకటన లో తెలిపారు. ఆధార్ కార్డు,పాసుపోర్టు సైజ్ ఫోటో సంబంధిత పత్రాలు జత చేసి మండల వ్యవసాయ అధికారి కార్యాలయం కొయ్యూరు లేదా తాడిచర్లలో ఇవ్వగలరు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చివరి తేదీ 22.10.2025 అని తెలిపారు.